## సమష్టిగా కృషి చేద్దాం.. గులాబీ జెండా ఎగురేద్దాం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 18 : బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం ఐక్యంగా ఉండి ఆలేరు గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరేద్దామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పారుపల్లిలో భిక్షమయ్యగౌడ్ నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించారని, ఈసారి కూడా బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చాలా బాగుందని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు మ్యానిఫెస్టోలోని నూతన ప్రకటించిన హామీలను గడపగడపకూ వెళ్లి వివరించాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ కొరె భిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, జిల్లా నాయకులు భాను ప్రసాద్, సర్పంచులు ఉప్పలయ్య, రమేశ్ గౌడ్, తిరుమల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బూడిద రాములు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్‌రెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు శంతన్‌రాజు పాల్గొన్నారు.

## ఆలేరు, భువనగిరిలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించామని చెప్పారు. ఆలేరులో ప్రతిపక్షాలకు మరోసారి చుక్కెదురు తప్పదన్నారు. బీఆర్ఎస్‌పై ప్రజల్లో అసంతృప్తి, అసమ్మతి లేదన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ప్రాంతంలో తిరిగే నైతిక హక్కు, అర్హత లేదని మండిపడ్డారు. కోమటిరెడ్డిని భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఓట్లు వేసి గెలిపిస్తే ఈ ప్రాంతానికి ఆయన చేసేందేమీ లేదన్నారు. నిత్యం రియల్ ఎస్టేట్ బ్రోకర్లను బెదిరిస్తూ, వారి వద్ద కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు టికెట్లు ఇప్పిస్తానని కోట్లలో డబ్బులు గుంజుకున్న నీచుడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే భువనగిరి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకుంటే ప్రజలు తరిమితరిమి కొడతారని హెచ్చరించారు.

# ఆలేరు ప్రజలు బీఆర్ఎస్ వెంటే..

- వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి
- ఒక్క రూపాయి పనిచేయని చేతకాని దద్దమ్మ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఆలేరులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి


ఆలేరులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరు, అక్టోబర్ 18 : ఆలేరు నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆలేరులో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, కాంగ్రెస్ నాయకులకు ఓటు హక్కు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆలేరు ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఐదు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో ఏ ఒక్క రూపాయి పనిచేయని చేతకాని దద్దమ్మ అని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఆలేరు పట్టణంలో రూ.15కోట్లతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వైకుంఠధామాలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మోడ్రన్ దోభీఘాట్ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతను మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పర్ శంకరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవీవెంకటేశ్, కౌన్సిలర్లు రాయపురం నర్సింహులు, కందుల శ్రీకాంత్, బేతి రాములు, జూకంటి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పత్తి వెంకటేశ్, సంపత్, పాసికంటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగారి మల్లేశ్, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మురారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆడెపు బాలస్వామి, జంపాల దశరథ, జూకంటి ఉప్పలయ్య, పంతం కృష్ణ, రామకృష్ణ, మొరిగాడి ఇంద్ర, సీసా మహేశ్వరి పాల్గొన్నారు.

## మహేంద్రయువ సేన బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మహేంద్ర యువసేన నాయకులు

రాజాపేట, అక్టోబర్ 18 : మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో బుధవారం రాజాపేట నుంచి యాదగిరిగుట్ట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం యాదగిరిగుట్టలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్, ఉంటుందని, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకపోయి ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, బీఆర్ఎస్ మహిళాధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, నాయకులు గౌటె లక్ష్మణ్, సందిల భాస్కర్‌గౌడ్, గుర్రం నర్సింహులు, రేగు సిద్ధులు, గంధమల్ల సురేశ్, సిరిపంగ మహేశ్, బాలరాజు పాల్గొన్నారు.


మాసాయిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మాసాయిపేటలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

యాదగిరిగుట్ట, ఆక్టోబర్ 18 : మండలంలోని మాసాయిపేటలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పథకాలు మరింత చేరువవుతాయని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేశ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుణగంటి బాబురావు, మండల ప్రధాన కార్యదర్శి బాలసిద్ధులు, నాయకులు సొప్పరి మధు, ఇంద్రసేనారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2000 మందితో బీఆర్ఎస్ నియోజకవర్గ యువసైన్యం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 : ఆలేరు నియోజకవర్గ స్థాయిలో 2000 మంది యువజన, సోషల్ మీడియా, విద్యార్థి విభాగం నాయకులతో బీఆర్ఎస్ యువ సైన్యాన్ని ఏర్పాటు చేశామని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ నూతన కమిటీని బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుర్కపల్లి మండలంలోని రుస్తాపురం గ్రామానికి చెందిన ర్యాకల రమేశ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఆలేరుకు చెందిన పల్లెపు శ్రీకాంత్, యాదగిరిగుట్టకు చెందిన ఒగ్గు మల్లేశ్, రాజాపేటకు చెందిన ఠాగూర్ శ్యాంకుమార్‌సింగ్, ఆత్మకూరు(ఎం)కు చెందిన పంజాల రాజుగౌడ్, గుండాలకు చెందిన ఎలిమినేటి నాగరాజు, మోటకొండూర్‌కు చెందిన గణగాని హరీశ్‌గౌడ్, బొమ్మలరామారానికి చెందిన గ్యార నాగరాజు, సెక్రటరీ జనరల్‌గా బండ జహంగీర్, మిట్ట అరుణ్‌గౌడ్, నాతి మల్లికార్జున్‌గౌడ్, రాసాల ఐలేశ్‌యాదవ్, మోత్కుపల్లి బాలకృష్ణన్, వల్లాల రాంమూర్తి, పన్నీరు భరత్, ధీరావత్ మోహన్ నాయక్‌తో పాటు 9 మంది అధికార ప్రతినిధులు, 27 మంది కార్యదర్శులు, 10 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో చేపట్టాల్సిన ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. ఇంటింటికి తిరుగుతూ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు.

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గెలుపు ఖాయం

బీఆర్ఎస్ గుండాల మండలాధ్యక్షుడు ఖలీల్


యువతను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఖలీల్

గుండాల, అక్టోబర్ 18 : బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్ అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో బట్టు మధు, అంగడి ప్రవీణ్, అంగడి వంశీతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొంగు శ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మ చిన్నపురెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిద్ధులు, కెక్కెర్ల నర్సయ్య, బాషెట్టి వీరస్వామి, బాషెట్టి యాదగిరి, మల్కాపురం వెంకటయ్య, రవీందర్, నాగబండి నవీన్‌కుమార్, కాలం రాజురెడ్డి, శామల శివారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

కావలెను
★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

షాపు అమ్మబడును
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలవు.నల్లగొండ.9247272429
NLG-323440

CHANGE OF NAME
★I, SABIA JABEEN MOHAMMED (Old Name), R/o. H.No. 5-10-292, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as SABIHA JABEEN (New Name), W/o. Mohammed Manzoor Hussain.
NT-320702
★I, SABIA JABEEN (Old Name), R/o. H.No. 5-10-292, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as SABIHA JABEEN (New Name), W/o. Mohammed Manzoor Hussain.
NT-320702
★I, GHOUSIYA BEGUM (Old Name), R/o. H.No. 5-11-216, Shanthi Nagar, Nalgonda Town Dist., TS. Changed My Name as GHOUSIA BEGUM (New Name), W/o. Syed Galib Pasha.
NT-320702
★I, GHALIB PASHA (Old Name), R/o. H.No. 5-11-216, Shanthi Nagar, Nalgonda Town Dist., TS. Changed My Name as SYED GALIB PASHA (New Name), S/o. Syed Sharfuddin.
NT-320702
★I, SADIQUA BEGUM (Old Name), R/o. H.No. 5-9-237, Hyderkhan Guda, Near Osmania Masjid, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED SADIQA BEGUM (New Name), W/o. Mohammed Najmuddin.
NT-320702

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626
నల్లగొండ : 9182777635
దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059